క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక


కౌలాస్ గంగాధర్

రుద్రూర్: మండల కేంద్రంలో మేరు సంఘం మండల నూతన కమిటీని సంఘ సభ్యులు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కౌలాస్ గంగాధర్, ఉపాధ్యక్షులుగా ఎన్నువార్ ధర్మపురి, ఈ సాయిబాబా, ప్రధాన కార్యదర్శిగా ఆర్ సత్యనారాయణ, కోశాధికారిగా వెన్న శైలేందర్, సహాయ కార్యదర్శులుగా టి సచిన్ కుమార్, ఆర్ మారుతి, సలహాదారులుగా ఈ రవి, ఎస్ ఆనంద్, ఎస్ సత్యనారాయణ, కె నాగభూషణం, నాగమణి, సావిత్రి, కార్యవర్గ సభ్యులుగా రమేశ్, రామకృష్ణ, సాయినాథ్, గంగాసాగర్, అఖిలేశ్, రఘునంద్, సందీప్ ఎన్నికయ్యారు.

సబ్సిడీపై జీలుగ విత్తనాలు



మోర్తాడ్: ఏర్గట్ల మండలంలోని తాళ్లరాంపూర్ సహకార సంఘంలో రాయితీ జీలుగ విత్తనాలను చైర్మన్ పెద్దకాపు శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం పంపిణీ చేశారు. రైతులు భూసారం పెంచడానికి పచ్చిరొట్టను వేయాలని అందుకు జీలుగ విత్తనాలు అవసరమని తెలిపారు. రాయితీ విత్తనాల పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఆడెపు గంగాప్రసాద్, ఏఈవో సాయి సచిన్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మేళనంలో కవితాగానం చేసిన హెగ్డోలి వాసి

పోతంగల్ (రుద్రూర్): తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో ఆదివారం హరిదా రచయితల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కవి సమ్మేళనంలో పోతంగల్ మండలం హెగ్డోలికి చెందిన కవి నాగం సాయిలు హాజరై కవితా గానం చేశారు. పదేళ్ల నా తెలంగాణ అనే కవితను వినిపించారు. మండలం నుంచి కవి సమ్మేళనంలో పాల్గొని కవితను వినిపించిన సాయిలును స్థానికులు అభినందనలు తెలిపారు.

ఘనంగా పెద్దమ్మతల్లి బోనాలు



రెంజల్: పెద్దమ్మతల్లి పండుగను ఆదివారం రెంజల్, వీరన్నగుట్ట గ్రామాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పెద్దమ్మతలికి బోనాలు సమర్పించారు. భక్తి శ్రద్ధలతో భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పు వాయిద్యాలతో గ్రామాల్లోని ప్రధాన వీధుల గుండా బోనాలతో గ్రామాల్లో ఊరేగింపు చేపట్టారు. కార్యక్రమాల్లో కుల సంఘాల పెద్దలు పాల్గొన్నారు.

ఉద్యమ నాయకుడికి సన్మానం



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీజేపీ నాయకులు పార్టీ జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్‌ను ఆదివారం ఘనంగా సన్మానించారు. తెలంగాణ ఉద్యమంలో జెస్సు అనిల్ ఎన్నో పోరాటాలు చేసి జైలు జీవితం గడిపాడని అన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్కం వేణు, దొండి ప్రకాశ్, పులి యుగందర్, బాశెట్టి రాజ్‌కుమార్, దక్షిణామూర్తి తదితరులు పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం

నవీపేట: మండల కేంద్రంలోని శ్రీ మాధవ విద్యానికేతన్ పాఠశాలలో 1997–98కి చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పాతంగల్ శివారులోని జీఎంఆర్ గార్డెన్‌లో ఆత్మీయ సమ్మేళనం చేపట్టారు. పూర్వ విద్యార్థులు అందరూ ఒకే చోటికి చేరడంతో నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. గురువులను సన్మానించారు. కార్యక్రమంలో గురువుల, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్యాపేటకు తరలిన నేతలు

సిరికొండ: సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరుగుతున్న ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులకు మండలం నుంచి సంఘ నాయకులు ఆదివారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పీవోడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గోదావరి మాట్లాడుతూ.. మహిళలపై జరుగుతున్న వివక్షతలకు వ్యతిరేకంగా పోరాడాలని ఆమె కోరారు. జిల్లా ఉపాధ్యక్షురాలు సత్యమ్మ డివిజన్ అధ్యక్షురాలు రమ, పుష్పలత, నాగమణి, నర్సక్క తదితరులు ఉన్నారు.

ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాలను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు పటాకులు కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. తెలంగాణ తల్లి విగ్రహాలతో పాటు గాంధీ, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. – సాక్షి, నెట్‌వర్క్


నందిపేటలో జెండావందనం చేస్తున్న ఎంపీపీ


నందిపేట జీపీ కార్యాలయ ఆవరణలో..


సాలూర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో..


చేపూర్‌లో కాంగ్రెస్ నాయకులు


ఆర్మూర్ ఆర్టీసీ డిపోలో జెండాను ఆవిష్కరిస్తున్న పర్సనల్ ఆఫీసర్ పద్మజ


రుద్రూర్‌లో ఎంపీపీ సుజాత


ఎడపల్లిలో ఎంపీపీ శ్రీనివాస్


వర్నిలో ఎంపీపీ మేక శ్రీలక్ష్మి


మోస్రాలో ఎంపీపీ పిట్ల ఉమాశ్రీరాములు


మెండోరాలో ఎంపీపీ


సాలూరలో తహసీల్దార్ రమేశ్


రెంజల్‌లో నివాళులు అర్పిస్తున్న నాయకులు


బోధన్ మున్సిపల్ కార్యాలయంలో..


ఎడపల్లి పీఎస్‌లో ఎస్సై వంశీచందర్‌రెడ్డి


ఏర్గట్లలో కాంగ్రెస్ నాయకులు


మోర్తాడ్‌లో డిప్యూటీ తహసీల్దార్ సుజాత


బాల్కొండ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు


ముప్కాల్‌లో ఉపాధ్యాయులు


వేల్పూర్‌లో డీసీసీబీ చైర్మన్ రమేశ్‌రెడ్డి


వేల్పూర్‌లో కాంగ్రెస్ నాయకులు


ఆర్మూర్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య


ఆర్మూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో..


మాక్లూర్ తహసీల్ కార్యాలయంలో..


చేపూర్‌లోని క్షత్రియ పాఠశాలలో అధ్యాపకులు


ఆలూర్‌లో కాంగ్రెస్ నాయకులు


ఆలూర్ సొసైటీలో చైర్మన్ తంబూరి శ్రీనివాస్

నిశిరాత్రిలో ఇసుక దందా..!

- పెద్ద వాగు నుంచి అక్రమంగా తరలింపు
- అక్రమార్కులకు అండగా నిలుస్తున్న అధికారులు

బాల్కొండ: మండలంలో ఇసుక అక్రమ తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. అక్రమార్కులు నిశిరాత్రిలో అందరి కళ్లు గప్పి ఇసుకను తరలిస్తు సొమ్ము చేసుకుంటున్నారు. పెద్దవాగు పరిసర ప్రాంతాల్లో ఉన్న గ్రామాల వీడీసీలే ఆ ఇసుక తరలింపునకు సుప్రీంలుగా మారాయి. దీంతో వీరి దందాకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. పెద్దవాగు ప్రవహించే కొన్ని గ్రామాల నుంచి ఇసుకను తీస్తు దందాను సాగిస్తున్నారు. అయినా అధికారులు మాముళ్ల మత్తులో ఉండటంతో తమకేమీ తెలియదన్నట్లుగా సెలవిస్తున్నారు. వీడీసీ సభ్యులు ట్రాక్టర్ ఇసుక రూ. 2 వేలకు తీసుకుంటున్నారు. అక్కడి నుంచి వినియోగదారుడికి చేరే వరకు రూ. 6 వేలకు పెరుగుతోంది. ఇలా ఇసుక అక్రమ వ్యాపారులు వినియోగదారుల నుంచి అక్రమంగా దండుకుంటున్నారు. ప్రభుత్వం ఇసుక పాయింట్లను ఏర్పాటు చేయడం లేదు. ఉచిత ఇసుక కూడా వ్యాపారులకు,


రెంజర్ల మీదుగా వెళ్తున్న ఇసుక ట్రాక్టర్

వీడీసీలకే వరమైందని చెప్పొచ్చు.

సెలవు దినం పండుగే..

సెలవు దినం వచ్చిందంటే ఇసుక అక్రమ దందా వ్యాపారులకు పండుగే అని చెప్పొచ్చు. ఆదివారం సెలవు దినం కావడంతో శనివారం రాత్రి నుంచే ఇసుక దందాను షురూ చేశారు. అధికారులకు సెలవు దినం కావడంతో ఎవరైనా ఫిర్యాదు చేసినా ఉదాసీనంగా వ్యవహరించవచ్చని ముందే వ్యాపారులతో కుమ్మక్కవుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాపై విచారణ చేపట్టాలని, ప్రభుత్వం ఇసుక పాయింట్లను ఏర్పాటుచేసి తక్కువ ధరలో వినియోగదారులకు ఇసుక అందించాలని పలువురు కోరుతున్నారు.

హైదరాబాద్ తరలిన ఉద్యమకారులు

ఖలీల్‌వాడి/సుభాష్‌నగర్: హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు జిల్లా కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు ప్రత్యేక బస్సులో ఆదివారం ఉదయం బయలుదేరారు. తెలంగాణ ఉద్యమకారులు వేడుకలకు తరలిరావాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానం మేరకు వెళ్లినట్లు వారు తెలిపారు. టీఎన్‌జీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గైని గంగారాం, కోనేరు సాయికుమార్, ఆదే ప్రవీణ్, గైని గంగాధర్, కంజర్ భూమయ్య, లాల్ సింగ్, పంతులు భాను, కోత్తూర్ శివరామకృష్ణ, జొన్న రమేష్, మగ్గి కిరణ్, మహేష్‌రెడ్డి, ఉన్నారు.



భానుడి ప్రతాపం


ఎండ తీవ్రతకు నిర్మానుష్యంగా మారిన అంబేడ్కర్ చౌరస్తా

ఆర్మూర్‌టౌన్: రోహిణి కార్తె ఆరంభం కావడంతో సూర్యుడు ప్రతాపం చూపుతున్నాడు. దీంతో ఎండవేడికి ప్రజలు అల్లాడిపోతున్నారు. ఆర్మూర్ పట్టణంలో ఉదయం 9 నుంచి భానుడు తన ప్రతాన్ని చూపుతున్నాడు. ఎండ వేడికి ప్రజలు బయటకు రావాలంటే జంకుతున్నారు. సాయంత్రం 7గంటల వరకు ఉక్కపోత పోవడం లేదు. ప్రజలు పలు జాగ్రత్తలు పాటించి బయటకు రావాలని వైద్యులు పేర్కొంటున్నారు.


పాతబస్టాండ్ రోడ్డుపై..

విద్యార్థులకు అభినందన

పెర్కిట్: ఆర్మూర్ మండలం చేపూర్‌లోని క్షత్రియ పాఠశాల విద్యార్థులు ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు క్షత్రియ విద్యా సంస్థల అధినేత అల్జాపూర్ శ్రీనివాస్ తెలిపారు. పాఠశాలలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలోని రాజారాం స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీల్లో విద్యార్థులు. కె. ప్రణతి స్టాండింగ్ జంప్, కొప్పుల రాంచరణ్, మార్వాడి విష్ణున్ష్, కొప్పుల వర్షిణి పరుగు పందెం పోటీల్లో పాల్గొని ప్రథమ స్థానాల్లో విజేతలుగా గెలుపొందారని అన్నారు. అనంతరం వీరు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో క్షత్రియ విద్యాసంస్థల వైస్ చైర్మన్ అల్జాపూర్ లక్ష్మీనారాయణ, కోశాధికారి అల్జాపూర్ గంగాధర్, అల్జాపూర్ దేవేందర్, లక్ష్మీనరసింహ స్వామి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపకులు

ఎండల్లో హాయ్ హాయ్

మోర్తాడ్: వేసవి వేళ కొందరు చిన్నారులు ఈత నేర్చుకుంటున్నారు. మండలంలోని సుంకెట్‌లో చిన్నారులు కొందరు వేసవి వేళ స్విమ్మింగ్ పూల్‌లో ఈత నేర్చుకుంటూ స్నానాలు చేశారు. వేసవి తాపం ఎక్కువగా ఉండటంతో పంట పొలాలకు నీరు అందించడానికి నిర్మించుకున్న నీటి ట్యాంక్‌ను చిన్నారులు స్విమ్మింగ్ పూల్‌గా భావించి సరదాగా గడిపారు.



సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	లవ్‌మీ (తెలుగు) – 12.05, 6.15 ఫ్యూరియోసా (తెలుగు) – 3.00 హిట్‌లిస్ట్ (తెలుగు) – 9.10
స్క్రీన్-2 –	గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి (తెలుగు) – 10.00, 1.05, 4.10, 7.15, 10.20
స్క్రీన్-3 –	గంగం గణేశా (తెలుగు) – 12.15, 3.20, 6.25, 9.30
స్క్రీన్-4 –	భజే వాయువేగం – 10.35, 1.30, 4.25, 7.20, 10.15

మురికి కూపం.. ప్రజలకు శాపం

- ఏళ్లుగా నిర్మాణం కాని మురికి కాలువలు
- ఇబ్బందుల్లో కాలనీవాసులు
- పట్టించుకోని అధికారులు


బోధన్ 2వ వార్డులోని మురికి కాలువ

బోధన్‌టౌన్: పట్టణంలోని మురుగు కాలువల వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. బల్దియా పరిధిలో ని వార్డుల్లో మురికి కాలువలు పూర్తి స్థాయిలో నిర్మాణాలు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీల్లో మురికి కాలువల నిర్మాణాలు చేపడతారని ప్రజలు ఏళ్లుగా ఎదురు చూస్తున్నా ఫలితం లేకుండా పోతోంది. బల్దియా పరిధిలో 38 వార్డులు ఉన్నాయి, పట్టణంలో లక్షా 20 వేలకు పైగా జనాభా నివాసం ఉంటోంది. 41.63 కిలో మీటర్ల మేర పట్టణం విస్తరించి ఉంది. పట్టణంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కాలనీలు వెలుస్తున్నాయి. కానీ అధికార యంత్రాంగం వసతులు కల్పించడంలో మాత్రం విఫలమయ్యారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణంలోని 38 వార్డులోని కాలనీల్లో మురికి కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణాలు పూర్తి స్థాయిలో జరగలేదు. దీంతో మురికి నీరు రోడ్లపైకి పారడంతో దుర్వాసన వస్తోంది. అంతేకాకుండా దోమల బెడద ఎక్కువై దోమకాటుకు గురవుతూ అనారోగ్యానికి గురవుతున్నారు.

వర్షాకాలం వచ్చిందంటే..

వర్షాకాలం వచ్చిందంటే పట్టణంలోని వేంకటేశ్వర, సరస్వతీనగర్, సాయి దుర్గా కాలనీతో పాటు పట్టణ శివార్లలో వెలిసిన గౌడ్స్ కాలనీ, వినాయక్‌నగర్ కాలనీ, ఆటోనగర్, గరీబ్ నవాజ్ కాలనీల్లో మురికి కాలువలతో పాటు, మురికి కాలువల నిర్మాణం లేక వర్షపు నీరు రోడ్లపై నిలుస్తోంది. దీంతో స్థానిక ప్రజలు రాకపోకలు సాగించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి కాలనీల్లో పూర్తి స్థాయిలో మురికి కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.